For Scrolling/breaking

Media Release

Date -21.08.2018

- కేరళ వరద బాధితులకు డిప్యూటీ సిఎం కూతురు కడియం కావ్య సాయం
- విరాళంగా మొదటి రెండు నెలల వేతనం
- కడియం ఫౌండేషన్ ద్వారా స్వచ్ఛంద సేవలు

వరంగల్, ఆగస్టు 21 : తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి కూతురు డాక్టర్ కడియం కావ్య కేరళ వరదల్లో బాధిత కుటుంబాల బాధలను చూసి చలించిపోయారు. కూడు, గూడు, గుడ్డకు కూడా ఎదురు చూసే పరిస్థితుల్లో ఉన్న కేరళ వరద బాధితులను ఆదుకునేందుకు తన వంతు సాయం చేయాలని ముందుకు వచ్చారు. డాక్టర్ గా చేరి  నెల రోజులే అవుతున్నా కడియం కావ్య తన మొదటి నెల వేతనంతో పాటు వచ్చే నెల వేతనాన్ని కూడా కలిపి రెండు నెలల మొత్తాన్ని చెక్ రూపంలో కేరళ బాధితుల సాయం కోసం వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ ఆమ్రపాలికి భర్త డాక్టర్ నజీర్, కూతురు దియాతో కలిసి అందించారు. ఇప్పటికే కడియం ఫౌండేషన్ ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థిని, విద్యార్థులు, వికలాంగులు, వృద్ధులు, అనాథలకోసం డాక్టర్ కడియం కావ్య పనిచేస్తున్నారు. పేదల కాలనీల్లో ఆరోగ్య క్యాంపులు, బాలికలకు హైజీన్ కిట్స్, విద్యార్థినిలకు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్,  వృద్ధులకు కావల్సిన సామాగ్రి అందిస్తూ స్వచ్ఛంద కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తన తండ్రి కడియం శ్రీహరి బాటలో నడుస్తూ పదిమందికి చేతనైన సాయం

చేయాలని, అవసరమైన చేయూతనివ్వాలనే ఆశయంతో కడియం ఫౌండేషన్ ద్వారా స్వచ్ఛంద సేవ చేస్తున్నారు.